# బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్5:** భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఆదివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, అధికారులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సభ్యులు చింతా ప్రభాకర్,ఆర్ వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, అభిలేష్ రెడ్డి ఉప సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ సంగారెడ్డి జిల్లా,ఏఐబీబీజే అధ్యక్షుడు, అడ్వకేట్ చిత్తారి అనంతయ్య మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి, దేశాభివృద్ధికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన పరిపాలనా దక్షత అఖండ భారతావనికి గర్వకారణమని కొనియాడారు. పలువురు దళిత నాయకులు పాల్గొన్నారు.దేశం గర్వించదగ్గ గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# దోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రామచందర్ నాయక్‌తోనే సాధ్యం....

**● మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్....**



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్0 5 :** నియోజకవర్గంలో గ్రామాలు ప్రజా పాలనలో భాగంగా డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయనినర్సింహులపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత డోర్నకల్ నియోజకవర్గ ప్రజలలో ప్రశాంత వాతావరణంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఇప్పటికే అన్ని గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లతో గ్రామాలు పరిశుభ్రతతో ఉన్నాయని ఐమాక్స్లైట్ల వెలుగులతో కాంతులు విరజిల్లుతున్నాయనీ వారు తెలిపారు. నిరంతరం ప్రజల సమస్య పైన ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించడంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో నియోజకవర్గ ముందంజలో ఉందని వారు కొనియాడారు.ఇప్పటికే డోర్నకల్ నియోజకవర్గంలో వేలాది మందికి నూతన రేషన్ కార్డులను ఇచ్చి 3500 మంది పేద ప్రజలకు ఇందిర ఇళ్లను నిర్మించి, పేద ప్రజలకు సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తూ ప్రతి విద్యార్థి ఆరోగ్యాన్ని కాపాడుతున్న ప్రభుత్వమే ప్రజా ప్రభుత్వం అనీ వారి అన్నారు.మరిపెడ మున్సిపాలిటీ లో బస్టాండ్ కేంద్రాన్ని చూస్తే అభివృద్ధి అంటే ఏంటో తెలుస్తుందని కొన్ని దఫాలుగా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న గత నాయకులు చేయలేని పని ప్రస్తుత ఎమ్మెల్యే చేస్తున్నారని వారన్నారు.

# మరణాన్ని జయించిన క్రీస్తు: కుక్కడం తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా ఈస్టర్ వేడుకలు





**తొలి అక్షరం/మాడుగులపల్లి/ఏప్రిల్ 5:** మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామం నందు తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రైస్తవ సోదరులు అత్యంత వైభవంగా, ప్రార్థనలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా దైవ సేవకులు డాక్టర్ రెవరెండ్ హరిబాబు నగరకంటి, సీనియర్ పాస్టర్ ఎన్.వి. జాకబ్ , మరియు బ్రదర్ ప్రభువరం చిట్యాల, చిట్యాల స్పర్జన్ పాల్గొని సంఘానికి దేవుని శక్తివంతమైన మాటలను బోధించారు. ఈస్టర్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు; ఇది మన జీవితాల్లోని చీకటిని తొలగించి వెలుగును నింపే నిరీక్షణకు చిహ్నం. పాపం నుండి విముక్తి పొంది, క్రీస్తు యేసు నందు కొత్త జీవితాన్ని ప్రారంభించే అద్భుతమైన సమయం ఇది, మానవాళి పాపాల కోసం సిలువపై ప్రాణత్యాగం చేసి, తిరిగి లేచిన యేసు చూపిన ప్రేమ సాటిలేనిదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, స్త్రీలు, పురుషులు, యవ్వనస్తులు మరియు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని. అందరూ కలిసి గీతాలాపనతో, ప్రార్థనలతో దేవుని మహిమపరిచారు. ఈస్టర్ పండుగ అందరిలోనూ కొత్త ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపిందని సంఘ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# కొత్త పార్టీకి తేదీ ఫిక్స్... పేరుపై ట్విస్ట్‌తో కవిత సంచలన ఎంట్రీ! తెలంగాణలో రాజకీయ తుఫాన్

**ఈ నెల 25న పార్టీ ఆవిర్భావం..**

**కవిత కీలక ప్రకటన**

**టీఆర్ఎస్ పేరు పరిశీలనలోనే...**

**మార్పుపై ఉత్కంఠ కొనసాగింపు**

**డా. నలమాస శ్రీకాంత్ గౌడ్ చురుకైన పాత్రడ కవితకు బలమైన అండ**

**కాంగ్రెస్‌పై యుద్ధ ఘంటిక...**

**బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు**

**సభ్యత్వ కార్యక్రమాల్లో వేగం..**

**గ్రామ స్థాయిలో కేడర్ నిర్మాణం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 5:** హైదరాబాద్ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.. కారణం కల్వకుంట్ల కవిత తీసుకున్న సంచలన నిర్ణయం. కొత్త పార్టీ ఏర్పాటు కేవలం ఊహాగానాలకే పరిమితం కాలేదుడ ఆమె స్పష్టంగా తేదీని ప్రకటించారు ఈ నెల 25న కొత్త పార్టీ ఆవిర్భావం. ఈ ఒక్క ప్రకటనతోనే తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చలు మొదలయ్యాయి."పాత పేరుడ కొత్త జెండాడ కొత్త అజెండా" అంటూ కవిత ఇచ్చిన సంకేతం ఇప్పుడు మరింత ఆసక్తికర మలుపు తిరిగింది. ముఖ్యంగా 'తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)' పేరును పరిశీలిస్తున్నట్లు ప్రకటించినాడ అదే పేరు ఫైనల్ అయ్యిందా? లేక మారుతుందా? అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం వద్ద 'తెలంగాణ ప్రజా జాగృతి పార్టీ' పేరుతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందన్న సమాచారం వెలుగులోకి రావడంతో, ఒకటి అధికారిక పేరుడ మరొకటి రాజకీయంగా వినిపించే పేరు కావచ్చన్న చర్చలు జోరందుకున్నాయి. టీఆర్ఎస్ పేరుతో భావోద్వేగాన్ని రేకెత్తిస్తూడ చివరికి కొత్త పేరుతో ముందుకు వచ్చే వ్యూహమా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ రాజకీయ ప్రయాణంలో కవితకు అండగా నిలుస్తున్న ప్రముఖ విశ్లేషకుడు డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. టీవీ చర్చల్లో కవిత ఆలోచనలను బలంగా వినిపిస్తున్న ఆయన, "పేరు కంటే పెద్దది భావండ టీఆర్ఎస్ అనేది తెలంగాణ ఆత్మతో ముడిపడిన పేరు. అదే భావోద్వేగాన్ని ప్రజల్లో మళ్లీ మేల్కొలిపే ప్రయత్నమే ఇది" అని విశ్లేషించారు. సభ్యత్వ కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొంటూ, కవిత విజన్‌ను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్తున్నారు.కేసీఆర్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత ఖాళీగా ఉన్న టీఆర్ఎస్ పేరును తిరిగి వినియోగించుకోవాలనే ఆలోచన రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. అయితే "మా జెండా గులాబీ కాదు" అంటూ కవిత చెప్పిన మాటలు కొత్తదనాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల ఆధారంగా పార్టీ నిర్మాణం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.ఇక కాంగ్రెస్ పార్టీనే ప్రధాన శత్రువుగా ప్రకటిస్తూ కవిత పోరాటానికి సిద్ధమయ్యారు. బీఆర్ఎస్‌ను 'ధనిక పార్టీ'గా విమర్శిస్తూ, కొత్త ప్రత్యామ్నాయ రాజకీయాలకు శ్రీకారం చుడుతున్నారు.అమరవీరుల స్థూపం వద్ద నివాళులతో ప్రారంభమయ్యే ఈ కొత్త రాజకీయ ప్రయాణం కేవలం పార్టీ ప్రారంభం కాదుడ ఒక భావోద్వేగ పునర్జన్మ.ఇప్పుడు తెలంగాణ ఎదుట నిలిచిన ప్రశ్న 25వ తేదీన పుట్టేది కొత్త పార్టీనా? లేక టీఆర్ఎస్ పేరుతో కొత్త రాజకీయ యుగమా?

తాడూరి సంపత్ సీనియర్ జర్నలిస్ట్



# దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం







**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 5:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట చిట్యాల నార్కట్పల్లి మండలాల దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ శిబిరం రామన్నపేటలో నిర్వహించడం జరిగింది అందులో భాగంగా ఈ యొక్క శిబిరానికి సమారోప కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని మార్గదర్శనం చేయడం జరిగింది ఈ శిబిరంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటినీ ప్రజల కందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్రంలో మచ్చలేని ప్రభుత్వం నడుస్తుందని అన్నారు పంచవర్ష ప్రణాళికలో భాగంగా అనేక అంశాల పైన వారు మార్గదర్శనం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం కి యువమోర్చా అధికార ప్రతినిధి సతీష్ యాదవ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నకిరె కంటి. మొగులయ్య బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు మైల నరసింహ జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ బిజెపి రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్ జిల్లా నాయకులు మదురి ప్రభాకర్ రావు ఎం సంజీవరెడ్డి బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి పీక వెంకన్న గుండాల నరేష్ మరియు శ్రీనివాసు బిజెపి జిల్లా నాయకులు అక్కేనపల్లి సైదులు రుద్రవరపు లింగస్వామి పల్లపు దుర్గయ్య జంగిలి సత్యనారాయణ మరియు బెజ్జంకి శివకుమార్, బట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఇనుగుర్తిలో సమానత్వ జ్యోతి వెలిగించిన జగ్జీవన్ రామ్ జయంతి




**అంబేద్కర్ యువజన సంఘం**

**ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం**

**ప్రజాప్రతినిధులు, యువత పెద్దఎత్తున**

**పాల్గొని నివాళులు**

**సమ సమాజ నిర్మాణమే నిజమైన**

**నివాళి అని పిలుపు**

**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 5:** మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సామాజిక సమానత్వం, దళితుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేతకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమానికి సర్పంచులు తమ్ముడపల్లి కుమార్, జాటోతు హరిచంద్, దిశా కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, నాయకులు దార్ల రామ్మూర్తి తదితరులు కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సమానత్వం కోసం పోరాడిన జగ్జీవన్ రామ్ ఆలోచనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. సమ సమాజ నిర్మాణానికి ఆయన చూపిన మార్గంలో నడవాలని, దళితుల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దార్ల రామ్మూర్తి, బేతమల చంద్రయ్య, మామిడి అశోక్, వేముల శ్రీనివాస్, రాజాలు, గుజ్జునూరి వెంకన్న (గడ్డం), గుజ్జునూరి వెంకన్న (డబ్బా), పప్పుల వెంకన్న (టీచర్), మల్లెపాక రమేష్, పప్పుల యాకయ్య, మంకాళి యాకయ్య, చీదురు రాము, తమ్మడపల్లి పవన్, పడాల కుమార్, పసునూరి జంపయ్య, గుజ్జునూరి అనిల్ కుమార్, ఇసంపల్లి జానీ, వల్లంల మురళి, చిన్నాల ప్రశాంత్, చెడిపాక రఘు, పోలేపాక వెంకటేశ్వర్లు, తమ్మడపల్లి వెంకట సాయిలు, నరేష్, భూపతి భరణి, చిట్టిమల్ల అశోక్, మూటమారి సాయికిరణ్, దేవులపల్లి కిరణ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వారి పిల్లలను ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో చేర్పించిన ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 5:** ఆదివారం అయినప్పటికీ కూడా బడిబాట కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల వెల్లంకి ఉపాధ్యాయులు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ దంపతులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది .వారు అంగీకరించి వారి పిల్లలను ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో చేర్చి, వెల్లంకి గ్రామస్తులకు ఆదర్శంగా నిలిచారు. అనంతరము గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని సాయంత్రం వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి, ఏఏపిసి చైర్ పర్సన్ పులగం సులోచన , ఉప సర్పంచ్ మిర్యాల రాజ్ కుమార్ , మాజీ ఎస్ఎంసి చైర్ పర్సన్ కర్రే రాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, మందుగుల వెంకటయ్య, నకిరేకంటి అశ్విని పాల్గొని విజయవంతం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్ , ఏ ఏ పీ సి చైర్ పర్సన్ ధన్యవాదములు తెలిపారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం...

### నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్

**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 05 :**గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై మాలోత్ సురేష్ సూచించారు. నర్సింహులపేట మండలం కౌసల్యదేవిపల్లిగ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో నేరాలను నియంత్రించడానికి, శాంతి భద్రతలను కాపాడడానికి సీసీ కెమెరాలు అవసరమని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను నియంత్రించడం, అనుమానాస్పద కదలికలను గుర్తించడం



సులభమవుతుందని తెలిపారు.ప్రజల భద్రతను కాపాడడంలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. నేర సంఘటనలు జరిగినప్పుడు దర్యాప్తుకు సీసీ కెమెరాలు ఉపయుక్తంగా ఉంటాయని వివరించారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ గ్రామ భద్రతను కాపాడేందుకు ముందుకు రావాలని సూచించారు. సీసీ కెమెరాల నిర్వహణను సక్రమంగా కొనసాగిస్తూ, వాటి ద్వారా గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ యడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ రవి, కార్యదర్శి సుధాకర్, వెంకటయ్య ఎడ్ల పెద్ద శ్రీనివాస్ రెడ్డి, అన్నంగి నరేష్,బానోత్ సురేష్, హరీష్, సుబ్బారావు గంగాధరి సత్తయ్య ,నర్సింహరెడ్డి గ్రామస్తులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జగ్జీవన్ రామ్ ఆశయాలు సమ సమాజానికి దీప్తిమంతమైన దారిదీపం

### ఎస్సై చిర్ర రమేష్ బాబు పిలుపు

### కార్మికులు, కర్షకుల హక్కుల కోసం నిరంతర పోరాటం

### అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో సేవలు

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 5:** సమ సమాజ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేసిన స్వర్గీయ మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ ఆశయాలు నేటికీ సమాజానికి దారిదీపంగా నిలుస్తున్నాయని నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు అన్నారు. ఆదివారం నెల్లికుదురు విశ్రాంతి భవనంలో



ఎమ్మార్పీఎస్, బహుజన ఐక్యవేదిక సమితి ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ, కార్మికులు, కర్షకుల హక్కుల సాధన కోసం జగ్జీవన్ రామ్ జీవితాంతం కృషి చేశారని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నైనాల సర్పంచి యాసం రమేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తూల్ల వెంకన్న, హెచ్ వెంకటేశ్వర్లు, జెల్ల వెంకటేష్, పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్, హెచ్.ఎం .హెచ్. నరేంద్ర కుమార్, మహిళా నాయకురాలు హెచ్ అలివేలు, వడ్లకొండ యాకయ్య, బాబు గౌడ్, దాసరి ప్రకాష్, నరసయ్య, హెచ్ రవి, వరిపల్లి వెంకటేష్, ఎల్లయ్య, ఏర్పుల యుగేందర్, బీర్రు భగత్, జిలకర శ్రీధర్, తూల్ల వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గర్దాసు విక్రమ్ సర్పంచ్ ఇంద్రపాలనగరం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 5:** గ్రామపంచాయతి కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు నిర్వహించిన అనంతరం మెయిన్ రోడ్డు లోగల అంబేద్కర్ విగ్రహం వద్దఎమ్మార్పీఎస్ గ్రామ శాక ఆధ్వర్యంలో నిర్వహించిన జయంత్తోత్సవాలలో సర్పంచ్ గర్దాస్ విక్రమ్ పూలమాల లు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామిలి, వార్డ్ మెంబెర్ లు చిన్నలచ్చి శంకరమ్మ,కప్పల మంగమ్మ, పుట్టల లక్ష్మమ్మ ముత్యాలు,నల్ల ఎల్లేష్, కాటపల్లి యాదయ్య మాజీ సర్పంచ్,ఈర్లపల్లి మల్లయ్య,రాస వెంకటేష్,రవ్వనర్సింహా, సింగణబోయిన జంగయ్య,మంటి లింగస్వామి, నల్ల యాదయ్య, నల్ల లక్ష్మయ్య, నల్ల రమేష్, గర్దాస్ కరుణాకర్,గోళ్లేపల్లి యాదయ్య,చిన్నపాక సురేష్, బొల్ల నాగరాజు,రాధారపు మల్లేశం,ఈర్లపల్లి రమేష్, ఈర్లపల్లి సైదులు,నల్ల భాస్కర్,శివగల్ల జ్ఞానేశ్వర్,మంటి స్వామి,నల్ల రామస్వామి,శివగల్ల కృష్ణ, సంపత్,బాజ నరేందర్, పుట్టల రాములు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాగారంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### ఎమ్మార్పీఎస్ ఇనుగుర్తి మండల అధ్యక్షుడు చెడుపాక యాకన్న ఆధ్వర్యంలో

### సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్యతో పాటు గ్రామ నాయకుల ఘన నివాళులు

**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 5:** ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారంలో భారత దేశ తొలి దళిత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఇనుగుర్తి మండల అధ్యక్షుడు చెడుపాక యాకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్యతో పాటు



పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన నాయకులు, బాబూ జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మనపెల్లి సతీష్, వార్డ్ మెంబర్లు బైరు వినయ్ గౌడ్, ముత్యాల సోమక్క వెంకన్న, గుండాల మంగమ్మ ధర్మయ్య, చెడుపాక సురేష్, నాయకులు బైరు వెంకటయ్య, బైరు శ్రీనివాస్, ఉడుత కొమరుమల్లు యాదవ్, తిరుమల్ రెడ్డి, గుండాల దుర్గాస్వామి, డిష్ వెంకన్న, నాయిని కొమురయ్య, చెడుపాక వెంకన్న, దర్గయ్య, గడ్డం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 5:**రామన్నపేట మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ మాట్లాడుతూ దేశంలో అత్యధిక కాలం పాటు కేంద్ర మంత్రిగా పనిచేశాడని, వివిధ శాఖలకు మంత్రిగా పనిచేస్తూ దేశానికి అత్యధిక సేవ చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలను గుర్తు చేశాడు. సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మాదిగ మాట్లాడుతూ దేశానికి అత్యధిక సేవ చేసిన బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి నల్ల స్వామి మాదిగ, ఈర్లపల్లి రమేష్, నల్ల యాదయ్య, మంటి లింగస్వామి, నోముల మల్లేష్, చిప్పలపల్లి జితేందర్, నల్ల రామస్వామి, నోముల కృష్ణ, నల్ల లక్ష్మయ్య, శివ గళ్ళ జ్ఞానేశ్వర్, నల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 5:**రామన్నపేట మండలం వెల్లంకి గ్రామపంచాయతీ కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి జగ్జీవన్ రామ్ మన దేశానికి చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిర్యాల రాజకుమార్ వార్డుసభ్యులు నకిరేకంటి నరేష్ , సండ్ల లింగయ్య, జువ్వ గోని మల్లమ్మ, జినుకా ంతి మిరియాల జగన్నాథం, మొగిలి భాగ్య లక్ష్మి, గంజి భాస్కర్, కన్నెబోయిన రాజలింగం గ్రామ ప్రజలు , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు



# సిటీలో 'అద్దె' వేట.. సామాన్యుడి విలవిల!

**● భాగ్యనగరంలో అద్దె దోపిడీ: బతుకుదెరువుకు వచ్చి బందీలుగా మారుతున్న వలస జీవులు ● శ్రమంతా అద్దెకే: రూ. 25 వేల సంపాదనలో సగం ఇంటి యజమానికే.. మిగిలిన చిల్లరతోనే చాకిరీ. ● కన్నీటి కిరాయి: కష్టపడి రోజుకు రూ. 300 చెల్లిస్తున్నా.. తప్పని 'ఓనర్ల' పెత్తనం, నిత్యం మాటల తూటాలు. ● అద్దెదారికి అగౌరవం: ఉచితంగా ఉండటం లేదు.. అయినా బానిసల్లా చూస్తున్న వైనం.. ప్రశ్నిస్తే ఖాళీ చేయాలని బెదిరింపులు. ● పాలకుల కంటికి ఆనని గోస: ఎమ్మెల్యే క్వార్టర్లు, సెక్రటేరియట్ మధ్యే పేదవాడి 'గూడు' చెదురుతోంది. ● అద్దె నియంత్రణే మార్గం: ఏరియాని బట్టి ప్రభుత్వం ధరలు నిర్ణయిస్తేనే సామాన్యుడికి ఆత్మగౌరవంతో కూడిన నివాసం.**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 5:** కలల నగరం.. కోటి ఆశలతో ఊపిరి పోసుకున్న భాగ్యనగరం నేడు అద్దెదారుల పాలిట నరకప్రాయంగా మారుతోంది. పల్లెల్లో పనులు లేక, కుటుంబాలను సాదుకోవడానికి పట్నం వచ్చిన సామాన్యుడు 'అద్దె' కోరల్లో చిక్కుకుని విలవిలలాడుతున్నాడు. నెలకు రూ. 20 నుంచి 25 వేల మధ్య సంపాదించే మధ్యతరగతి జీవి, కేవలం తలదాచుకోవడానికే రూ. 10 వేలు వెచ్చించాల్సి వస్తోంది. అంటే, నెలలో పదిహేను రోజుల కష్టం కేవలం ఇంటి యజమాని జేబు నింపడానికే సరిపోతోంది. మిగిలిన కొద్దిపాటి సొమ్ముతో పిల్లల ఫీజులు, తిండి, ఇతర ఖర్చులు వెళ్లదీయలేక సగటు జీవి అర్ధాకలితో అలమటిస్తున్నాడు.**అద్దె కడితే 'యజమాని' కాదు.. 'బానిస' అనుకుంటున్నారు!** ఇక్కడ విచారకరమైన విషయం ఏమిటంటే.. పైసలిచ్చి ఉంటున్న అద్దెదారులపై యజమానులు చెలాయిస్తున్న అపరిమిత పెత్తనం. ప్రతి రోజూ సుమారు రూ. 300 కష్టపడి చెల్లిస్తున్నా, వారిని కనీస గౌరవం లేని వ్యక్తులుగా చూస్తున్నారు. నీళ్ల వాడకం దగ్గర ఆంక్షలు, గోడకు మేకు కొడితే గొడవలు, ఇంటికి ఎవరైనా అతిథులు వస్తే చిర్రుబుర్రులాడటం కొందరు యజమానులకు నిత్యకృత్యమైంది. "మా ఇంట్లో ఉంటున్నారు కదా" అనే అహంకారంతో అద్దెదారుల వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తున్నారు. ఊరికి పోతే బతుకుదెరువు లేదు.. ఇక్కడ ఉంటే ఈ అవమానాలు తప్పవు.. ఇలాంటి దారుణమైన స్థితిలో సామాన్యుడు నలిగిపోతున్నాడు.**ప్రభుత్వ నిర్లక్ష్యం – అందని భరోసా:** హైదరాబాద్‌లోనే అసెంబ్లీ ఉంది, ఇక్కడే ముఖ్యమంత్రి మొదలుకుని మంత్రుల వరకు అందరూ తిరుగుతుంటారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ప్రచారం జరుగుతున్నా, సామాన్యుడి ప్రాథమిక అవసరమైన 'నివాస భద్రత'పై ఒక్క చట్టం కూడా రావడం లేదు. విచ్చలవిడిగా పెరుగుతున్న అద్దెలను కట్టడి చేసే నాథుడే లేడు. యజమానులు ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతున్నా ప్రభుత్వం మూగప్రేక్షకుడిలా చూస్తోంది. **ప్రభుత్వం వెంటనే స్పందించాలి – సామాన్యుడి డిమాండ్లు ఇవే:**సామాన్యుడి బతుకు భారమవ్వకూడ దంటే ప్రభుత్వం కచ్చితంగా అద్దె నియంత్రణ చట్టాన్ని పటిష్టం చేయాలి.**రేటు కార్డు విధానం:** హోటళ్లలో రేట్లు ఉన్నట్లుగా, గదుల సంఖ్యను బట్టి ప్రభుత్వం అద్దెలను నిర్ణయించాలి. సింగిల్ బెడ్ రూమ్, డబుల్ బెడ్ రూమ్ గదులకు ఆయా ఏరియాలను బట్టి గరిష్ట అద్దె పరిమితిని ప్రభుత్వం ప్రకటించాలి.**అద్దెదారుల రక్షణ చట్టం:** యజమానుల వేధింపుల నుంచి అద్దెదారులను కాపాడేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చి, క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయాలి.**నియంత్రణ విభాగం:** అద్దె సమస్యలపై ఫిర్యాదు చేయడానికి ప్రతి మండల స్థాయిలో ఒక అధికారిని లేదా కమిటీని నియమించాలి.తమ ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు మేడల్లో కూర్చుని మురిసిపోవడం కాదు.. మురికివాడల్లో, ఇరుకు గదుల్లో అద్దె కష్టాలతో నలుగుతున్న పేదవాడి గోడు వినాలి. అప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకుంటుంది.

